

మాచిరాజు కామేశ్వర రావు

# ప్రకృతి

**ఈ ఎనిమిదేళ్ళుగా శ్రీధర్ పరిమళని తలచుకుంటూనే గడిపాడు. ఆమె కోరికని నెరవేర్చుకోడానికి బి.కామ్.లో చేరాడు. బ్యాంక్ ఆఫీసరుగా పరిమళకి కనిపించాలి. అనుకున్నది సాధించి పరిమళని చూడటానికి బయల్దేరాడు.**

చి॥ శ్రీధర్‌ని,

అమ్మ దీవించి వ్రాయునది నీ దగ్గర్నుంచి ఉత్తరం వచ్చి రెండు నెలలు దాటింది నేను మూడు ఉత్తరాలు వ్రాసినా కనీసం ఒక్కదానికి కూడా జవాబు వ్రాయలేదు నాకు నాలుగువందల మైళ్ళ దూరం వెళ్ళిపోయావు-కనీసం పదిరోజులకైనా ఓ ఉత్తరం వ్రాయకపోతే నా మనసు పరిపరి విధాల పోతుంది ముసలితనంవల్ల కొంత, నీ నుంచి ఉత్తరం రాక కొంత-రాత్రి నిద్ర ఉండటంలేదు

ఇక ఇలా లాభంలేదు నువ్వు ఎన్ని కుంటి సాకులు చెప్పినా ఊరుకునేదిలేదు ఈ ఫాల్గుణంలో నీ పెళ్ళిచేసేస్తాను-అన్నయ్య, వదిన కూడా అదే మంచిదంటున్నారు. నీకు తగని బద్ధకం-నా చిన్న కోడలే నాకు ఉత్తరాలు వ్రాస్తూ వుంటుంది

నువ్వు పండగకి నాల్గురోజులు సెలవపెట్టుకుని రా! ఇక్కడ నాలుగైదు సంబంధాలు-మంచివి ఉన్నాయి వదినవాళ్ళ బాబాయి కూతుళ్ళలో ఎవరినైనా తన తోడికోడలుగా చేసుకోవాలని ఆశపడుతోంది

నీ ఆరోగ్యం జాగ్రత్త! ఊరికే హోటల్ టీలు తాగకు ఎప్పుడు రాబోతున్నదీ ముందే ఉత్తరం వ్రాయి

చిట్టి బాబీ బాబాయిని తొందరగా రమ్మనమని వ్రాయమన్నారు.

ఇట్లు
మీ
అమ్మ

చదివేసిన ఉత్తరాన్ని చొక్కా పై జేబులో పెట్టుకుంటూ నవ్వుకున్నాడు శ్రీధర్.

ఏ అమ్మ వ్రాసిన ఉత్తరమైనా ఇలాగే ఉంటుందేమో!

స్త్రీని ప్రకృతితో పోల్చిన మహానుభావుడికి ఎంత సునిశిత జ్ఞానం ఉందో!

ప్రకృతి ఋతువులకి తగ్గట్టుగా తనని తాను మలుచుకుంటుంది, మార్చుకుంటుంది

స్త్రీ తన స్థానాన్ని బట్టి తల్లిగా, భార్యగా, చెల్లెలిగా కూతురిగా ప్రేమని పంచి పెడుతుంది.

ప్రేమ అనే పదం మనసులోకి రాగానే శ్రీధర్‌కి పరిమళ గుర్తుకు వస్తుంది!

అవును-తన ఒక్కగానొక్క నేస్తం పరిమళ!

పరిమళ గుర్తుకురాగానే అతని మనసులో పరిమళాలు నిండుతాయి

ప్రాతఃకాలంలో, పాలరాతి కృష్ణుడి విగ్రహం ముందు నిశ్శబ్దంగా కాలుతూ, సువాసనలు వ్యాపింపజేసే సన్నని అగరువత్తిముందు నిలబడ్డ మధురమైన భావన!

'అమ్మ ఇక కోడలిని తెచ్చుకోవాలని తొందర పడుతోంది. ఇంక పరిమళని కలవక తప్పదు!' అని దృఢంగా అనుకున్నాడు-బ్యాంక్ ప్రొబేషనరీ ఆఫీసర్ శ్రీధర్

* * *

రైలు చీకట్లో వెలుగును వెతుక్కుంటూ పరుగులు తీస్తోంది

చీకటిని ఆనుకుని కూర్చున్న శ్రీధర్, నిద్రిస్తున్న ప్రకృతిని విడజల్లిన వజ్రపుపొడిలా కాంతితో మెరుస్తున్న ఆకాశాన్ని చూస్తున్నాడు.

కదులుతున్న మబ్బులలోంచి, చుక్కలకన్నా కాంతివంతంగా మెరిసిపోతున్న ఒక ఆకారం శ్రీధర్‌ని సమీపిస్తోంది

దగ్గరికి వచ్చినకొద్దీ ఆ ఆకారం ఒక అమ్మాయిదని అర్థం అవుతోంది

పచ్చని ప్రకృతిమధ్య నీలం మడుగులో ముగ్ధ మనోహరంగా తల ఎత్తి భాస్కరుడిని చూసి మురిసిపోయే కమలం గుర్తుకువస్తోంది

పెద్ద పెద్ద కళ్ళు-అమాయకత్వంతో నిండి పొటారుగా ఉన్న నాసిక. చిన్న నోరు-ఎర్రగా మెరుస్తూ! గుండ్రటి మొహం!!

ఆమె...

పరిమళ!

చేతులు రెండూ చాచి, శ్రీధర్ వైపుకే నవ్వుతూ తేలివస్తోంది.

లేత ఆకుపచ్చ రంగు గౌనులో-రెండు జడలతో-పది సంవత్సరాల వయసుని, భుజాన పుస్తకం సంచీలా మోస్తూ!

శ్రీధర్ పెదవులు చిన్నగా విచ్చుకున్నాయి.

అతని కళ్ళల్లో కొత్తగా చోటు చేసుకున్న కాంతి!

ఎంతగా ఊహించుకున్నా అతనికి పరిమళ చిన్నప్పటి రూపమే కళ్ళముందు కదులుతోంది.

పరిమళ ఇప్పుడు ఎలా ఉందో!

ఈ ఎనిమిది వసంతాలూ పరిమళ అందానికి ఎన్ని మెరుగులు దిద్దాయో!

* * *

రేగు చెట్టెక్కి కొమ్మలు దులుపుతున్న పదిహేనేళ్ళ శ్రీధర్ 'అబ్బా' అన్న అరుపుకి ఉలిక్కిపడి కిందకి చూశాడు.

నేలమీద తల పట్టుకుని నిలబడి ఉంది ఒక అమ్మాయి-ఆకుపచ్చ రంగు గౌనులో, రెండు జడలతో!

రేగిపళ్ళకోసం ఎవరో పిల్లలు విసిరిన రాయి కొమ్మలమధ్య చిక్కుకుని వుండిపోయి-కొమ్మలు దులుపుతుండటంవల్ల ఇప్పుడు అది కింద పడింది.

ఆ అమ్మాయి తలమీది ఎర్రటి రక్తం కనబడగానే గబగబ రెండు కొమ్మలు దిగి, అక్కడ్నుంచి ఉరికేశాడు శ్రీధర్.

ఆ అమ్మాయి రక్తం చూసికూడా ఏడవటం లేదు

"అంత పైనుంచి దూకావ్! దెబ్బ తగలలేదూ? అరె, రేగుముళ్ళతో నీ మోచేయి గీరుకుపోయింది" అంటూ శ్రీధర్ చేతిని తన చేతిలోకి తీసుకుంది ఆమె

శ్రీధర్ ఆశ్చర్యంగా, అమాయకంగా చూస్తున్న ఆకళ్ళలోకి చూశాడు.

"రాయి నేను విసరలేదు. కొమ్మ మీద నుంచి పడింది" తప్పు చేసినట్లుగా తల దించుకున్నాడు.

"నాకు తెలుసు" అంది.

శ్రీధర్ ఆ అమ్మాయి తలమీద అరచేతితో రుద్దాడు.

"అదే తగ్గిపోతుంది. నీ పేరేంటి? ఏ స్కూల్లో చదువుతున్నావు?" కుతూహలంగా శ్రీధర్ వేపు చూస్తూ అడిగింది.

"గవర్నమెంట్ స్కూల్లో – పదో క్లాసు. నా పేరు శ్రీధర్. నీ పేరు?"

"నా పేరు పరిమళ. మనం ఇద్దరం ఒకే స్కూలు. రోజూ కలుసుకోవచ్చు" హుషారుగా అంది పరిమళ.

శ్రీధర్‌కి, పరిమళకి అలా పరిచయమయింది.

పరిమళ అప్పుడు ఐదో క్లాసులో ఉంది.

శ్రీధర్ లేత హృదయం పరిమళని చూడగానే వింతగా స్పందించేది.

ఆమె తీయని మాటలు విరాళంగి ఆహతహ లాడేది మనసు.

శ్రీధర్, పరిమళకి రోజూ చెరువు గట్టుమీద ఉన్న ఆరుగాళ్ళమ్మ గుడిదగ్గర కలుసుకునేవారు. చెరువుగట్టుమీద గుడికి ఆనుకుని పెద్ద బండ ఉండి. ఇద్దరూ ఆ బండమీద కూర్చుని అస్తమిస్తున్న సూర్యుణ్ణి నారింజ రంగు కాంతిలో చెరువులోంచి తటుక్కున ఎగిరే చిన్న చిన్న చేపల్ని చూస్తూ చీకటిపడేవరకూ కబుర్లు చెప్పుకునేవారు. గుడి వెనక రేగి, ఉల్లనేరేడు చింతచెట్లు ఉండేవి.

శ్రీధర్ చెట్లెక్కి దులుపుతూ ఉంటే తన చిన్నారిచేతులతో వాటిని ఏరి, గౌనులో పోసుకునేది పరిమళ.

తరువాత ఇద్దరూ బండమీద కూర్చుని ఆ పళ్ళుతింటూ గంటలతరబడి కబుర్లు చెప్పుకునేవారు.

శ్రీధర్ ఆఊరికి కొత్త. మిగతా పిల్లలందరూ అతడిని తమతో చేరనిచ్చేవారు కాదు.

శ్రీధర్ స్వతహాగా నెమ్మదస్తుడు, మొహమాటస్తుడు పదిమందితో కలవలేడు.

కొత్త ఊరిలో ఆ చెరువుగట్టు, పరిమళ స్నేహం అతనికి వరంలాగే అనిపించాయి.

శ్రీధర్ తండ్రి వ్యాపారంలో పూర్తిగా దివాలాతీసి, ఆ పల్లెలో మిగులుతూ ఉన్న రెండెకరాల పొలంలో స్వయంగా వ్యవసాయం చేసుకునేందుకు ఆ ఊరు వచ్చేశాడు.

శ్రీధర్ అన్నయ్య పెళ్ళయిన అక్కగారింట్లో వైజాగ్‌లో ఉంటూ ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నాడు.

ప్రతిరోజూ స్కూల్లో "తొందరగా గుడిదగ్గరకి వచ్చేయ్. నీకోసం ఎదురుచూస్తా" అని చెప్పేది పరిమళ.

ఈరోజు అరిసెలు తెస్తా!" అని అప్పుడప్పుడు ఊరిస్తూ ఉండేది.

అరిసెలంటే శ్రీధర్‌కి ప్రాణం.

ఆ సంగతి తెలుసుకున్న పరిమళ ఇంట్లో దెబ్బలాడి నెలకోసారైనా అరిసెలు చేయించేది.

పరిమళ తెచ్చిన అరిసెలు ఇద్దరూ తుంచుకుని కబుర్లు చెప్పుకుంటూ తినేవారు.

శ్రీధర్ పరిమళ స్నేహాన్ని శ్రీధర్ క్లాసు పిల్లలు వేళాకోళం పట్టించేవారు.

శ్రీధర్ అదేమీ పట్టించుకునేవాడు కాదు.

ఆ ఊళ్ళో మొదటిసారిగా బ్యాంక్ తెరిచారు.

శ్రీధర్ పరిమళ రోజూ సాయంత్రం బ్యాంక్ ముందు నుంచే ఇళ్ళకు వెళ్ళేవారు.



బ్యాంకు కోసం మంచి డాబా యిల్లు తీసుకున్నారు. దీనికి అందమైన రంగులు వేశారు– అద్దాలు బిగించారు.

బ్యాంకు ఆఫీసరు మడతలునలగని ఇస్త్రీ బట్టల్లో, కళ్ళకి అద్దాలతో హుందాగా అందంగా ఉండే

వాడు.

బ్యాంక్ పక్కనే అతని యిల్లు.

రోజూ సాయంత్రం వస్తూ ఇంటి బయట కుర్చీ వేసుకుని, పుస్తకం చదువుతూ కూర్చునే బ్యాంకు ఆఫీసర్‌ని చూస్తుండేవారు ఇద్దరూ!

"నువ్వు కూడా బాగా చదువుకుని బ్యాంకు

ఆఫీసర్ని కావాలి!" అని రోజూ అంటూండేది పరిమళ

శ్రీధర్ నవ్వేసేవాడు "దాంకు ఆఫీసర్ అంటే మాటలా? బాగా చదవాలి" అనేవాడు.

"అయితే నేను రోజూ సాయంత్రం రాను. నువ్వు బాగా చదువు" అని సీరియస్‌గా అనేది.

"అమ్మో? నువ్వు రాకపోతే ఎలా? నేను రాత్రి బాగా చదువుకుంటాలే!" అని భయంగా, ఆమెరావడం ఎక్కడ మానేస్తుందో అని కంగారు పడుతూ అనేవాడు శ్రీధర్.

చూస్తుండగానే వేసవికాలం వచ్చేసింది.

పరీక్షలు అయిపోయాయి.

"ఫస్ట్‌క్లాస్‌లో పాస్ అవ్వాలి లేకపోతే బాంకు ఆఫీసర్ అవడం కష్టం!" అని కళ్ళు పెద్దవిచేసుకుని పరీక్షలు వస్తున్నప్పట్నుంచీ శ్రీధర్ ని హెచ్చరిస్తూ వచ్చింది పరిమళ

పరీక్షలున్న పదిరోజులూ ప్రతిరోజూ శ్రీధర్ వాళ్ళ ఇంటికేవచ్చి పరీక్షలు ఎలా వ్రాశాడో తను క్కునేది

పరిమళ పరీక్షలు అంతకుముందే అయిపోయాయి

"నా పరీక్షలకేంగానీ, నీ పరీక్షలు ముఖ్యం. నెంబర్లు పేపర్లో చూసుకోవాలిట కదా?" అనేది పరిమళ

పరీక్షలయిపోయాక ఇద్దరూ కలిసి, ఊరి టెంట్ హాల్లో సినిమా చూశారు

ఆరోజుల్లోనే శ్రీధర్ అన్నకి ఏదో ప్రయివేట్ కంపెనీలో ఉద్యోగం వచ్చింది అయితే ముందు రెండువేలు డిపాజిట్ కట్టాలిట

శ్రీధర్ తండ్రి రెండువేలు తీసుకుని విశాఖ వెళ్ళాడు

ఆరోజు సాయంత్రం తల్లి ఉల్లిపాయలు తెమ్మంటే శెట్టిగారి కొట్టుకు వెళ్ళాడు శ్రీధర్

అక్కడే చెల్లెలికోసం బుడగలు కొంటోంది పరిమళ

"అమ్మచేత అరిసెలు చేయించావు తొందరగా గుడిదగ్గరికి వచ్చేయి నీకోసం ఎదురుచూస్తూ ఉంటా" అని చెప్పింది పరిమళ

ఉల్లిపాయలు తీసుకుని హుషారుగా ఇంటికి వచ్చిన శ్రీధర్ ఇంట్లో ఉన్న జనాన్ని చూసి నిర్ఘాంతపోయాడు

తల్లి కొంగు నోట్లో దోపుకుని కుళ్ళి కుళ్ళి ఏడుస్తోంది

"మీ అన్నయ్య పెళ్ళిగాం ఇన్నాడు మీనాన్న ఒంట్లో బావులేదట వెంటనే రావాలి" పొరిగింటి అత్తయ్య చెప్పింది శ్రీధర్‌తో.

శ్రీధర్‌కి అందులో ఏడవాల్సిన పని ఏమిటో అర్థంకాలేదు

తండ్రి కష్టపడినప్పుడూ గుండెనొప్పి అంటూ బాధపడటం రెండు మూడు రోజులు మంచందిగ లేకపోవడం అతనికి తెలుసు!

తల్లికి ఇరుగు పొరుగులు ధైర్యంచెప్తున్నారు

అప్పటికప్పుడు అందరూ కలిసి శ్రీధర్‌ని తల్లిని బస్ ఎక్కించేశారు శ్రీధర్ మనసంతా పరిమళ మీదే ఉంది పరిమళ తనకోసం ఎదురు చూస్తూ ఉంటానంది! చీకటిపడేదాకా అక్కడే ఉండిపోతుందేమో? ఒకసారి వెళ్ళి చెప్పి రావడానికి కూడా వీల్లేదు

బస్‌లో ఏడుస్తున్న తల్లిమీద అతనికి అమితమైన చిరాకు కలిగింది

హఠాత్తుగా జబ్బుపడ్డ తండ్రిమీద పీకలదాకా కోపం వచ్చింది

పరిమళ పాపం తనకోసం ఎదురుచూస్తూ ఉంటుంది

ఆ ఊరు చేరాకగానీ తల్లి ఎందుకు ఏడ్చిందో అర్థంకాలేదు శ్రీధర్‌కి

వాళ్ళు ఆ ఊరుచేరిన రెండుగంటలకే తండ్రి శవం ఇంట్లోంచి బయటికి వెళ్ళింది.

శ్రీధర్‌కి మళ్ళీ ఆ ఊరువెళ్ళే వీలే చిక్కలేదు.

వైజాగ్‌లోనే కాలేజీలో చేరాడు

పరిమళ అతనికి అనుక్షణం గుర్తుకు వచ్చేది

ఉత్తరం వ్రాద్దామనుకునేవాడు అయితే పరిమళ తండ్రిపేరు ఇంటి అడ్రస్ తెలీదు స్కూల్‌కి వ్రాస్తే పరిమళ స్నేహితురాళ్ళు ఆమెని ఉడికిస్తారని భయం!

ఈ ఎనిమిదేళ్ళుగా శ్రీధర్ పరిమళని తలుచుకుంటూనే కాలం గడిపాడు

ఆమె కోరిక నెరవేర్చడానికే బి కాంలో చేరాడు

మళ్ళీ బాంక్ ఆఫీసరుగానే పరిమళకి కనిపించాలని అతని కోరిక.

పట్టుదలగా ప్రయత్నించి అనుకున్నది సాధించాడు అయితే ప్రొబేషన్ అయిపోయాక వెళ్ళి పరిమళని కలుద్దామనుకున్నాడు

తల్లి ఉత్తరం చూశాక ఇక పరిమళని కలిసి, ఆమెని శాశ్వతంగా తనవెంట తెచ్చుకోవాలని బయలుదేరాడు

* * *


సాయంత్రం కావొస్తుండగా ఆ ఊళ్ళో దిగాడు శ్రీధర్-రైలుదిగి, రెండు బస్‌లు మారి!

ఊరు బాగా మారింది.

పెద్ద పెద్ద ఇళ్ళు లేచాయి తారురోడ్డు వేశారు బజారంతా దీపస్తంభాలు ఉన్నాయి.

శ్రీధర్ పరిచయం ఉన్న మొహం కోసం వెతుక్కుంటూ కొంచెం కష్టంమీద పరిమళ ఇల్లు చేరుకున్నాడు

మేడమీద నుంచి దాటలో ఎండబెట్టిన ఒక



**ఉద్దేశ్యం**

"ఈ రోజు రాఖీపండగ కదా, ఎవరికైనా రాఖీ కట్టావా?" అడిగింది కమల విమలని.

"ఏమిటా మాటలు! ఎవర్నీ నేను ఆ ఉద్దేశ్యంతో చూడలేదు" అంది కమల.

-ఎస్. మురళీమోహన్, నరసన్నపేట.

**కొత్త కళ్ళద్దాలు** —MADHAV...



యాలను తీసుకుని కిందికి వస్తోంది పరిమళ తల్లి!

ఈ ఎనిమిదేళ్ళలోనే ఆవిడ జుట్టు బాగా తెల్లబడింది

"ఎవరు బాబూ ఎవరు కావాలి?" దాటకిటికీలో పెట్టింది ఆవిడ

"నేను శ్రీధర్‌ని గుర్తుపట్టలేదా అత్తయ్యా? పరిమళ ఇంట్లో ఉందా? శ్రీధర్ గుండెలు ఆనందంతో కొట్టుకుంటున్నాయి

"ఎవరూ సీతమ్మగారి శ్రీధర్‌వే? ఎంత పొడుగైపోయావు! లోపలికి రా బాబూ పరిమళ గుడికి వెళ్ళింది?" ఆప్యాయంగా ఆహ్వానించింది ఆవిడ

పరిమళ గుడికి వెళ్ళిందనగానే శ్రీధర్ గుండె ఝల్లుమంది

"నేనూ గుడికే వెళ్తున్నాను. మళ్ళీ వస్తాను" గబగబ గేటుతీసుకుని వెళ్ళిపోతున్న శ్రీధర్ కేసి ఆశ్చర్యంగా చూస్తూ ఉండిపోయింది ఆవిడ

శ్రీధర్ అడుగులు చురుగ్గా గుడివైపు పడుతున్నాయి.

అప్పటి బాంక్ అలాగే ఉంది. కొత్త రంగులు మాత్రం వేశారు ముందువైపు వేసిన అశోక వృక్షాలు పెరిగి బాంక్ అందాన్ని పెంచాయి. అప్పటి ఆఫీసర్ ఇంటిముందు ఇద్దరు పిల్లలు ఆడుకుంటున్నారు.

శ్రీధర్ కాళ్ళు కొద్దిగా వణుకుతున్నాయి.

మళ్ళీ ఎనిమిదేళ్ళకి పరిమళని చూడబోతున్నాడు.

పరిమళ ఇప్పుడెలా ఉందో?

తనని గుర్తుపడుతుందో లేదో?

శ్రీధర్ గుడిని సమీపించాడు గుడిలో అసలు మార్పే లేదు మారుతున్న కాలంతో ప్రమేయం లేనట్లుగా బండరాళ్ళతో కట్టిన గోడ అలాగే ఉంది

గుడిముందు రావిచెట్టు-చెట్టుమీద గోలగా అరుస్తూ పిట్టలు

చెరువుగట్టు ఎక్కాడు శ్రీధర్

అక్కడే బండరాయిమీద—

అస్తమిస్తున్న సూర్యుణ్ణి చూస్తూ అందమైన కన్నెపిల్ల—

ఆకుపచ్చ రంగు చీరలో, ఎగురుతున్న ముంగురులతో!

శ్రీధర్‌లో ఉద్వేగం పెరిగిపోయింది.

తడబడుతున్న అడుగులతో ఆమెని సమీపించాడు.

ఏదో సవ్వడికి ఈవైపుకి చూసిన ఆమె శ్రీధర్‌ని చూడగానే ప్రశ్నార్థకంగా మొహంపెట్టింది.

సందేహంలేదు!

ఆ విశాలమైన కళ్ళు, అమాయకత్వాన్ని నింపుకుని-అవి పరిమళవే!

పరిమళ' మనస్ఫూర్తిగా ఆ మాటలు శ్రీధర్ పెదవులని చీల్చుకుని బయటపడ్డాయి.

పరిమళ మొహంలోకి కొత్తవెలుగు వచ్చింది

"శ్రీధర్... నువ్వు శ్రీధర్‌వికదూ?" సంభ్రమంగా లేచి నిలబడింది

తనని ఆమె గుర్తించడంతో ఎంతో తృప్తిగా అనిపించింది శ్రీధర్‌కి

"హమ్మయ్య గురుపట్టావన్నమాట!" తేలిగ్గా నవ్వేస్తూ అన్నాడు శ్రీధర్.

"నిన్ను గుర్తుపట్టలేకపోవడం ఏమిటి? ఇలా కూర్చో!" తనూ కూర్చుంటూ శ్రీధర్‌కి చోటు చూపించింది పరిమళ.

పరిమళ పక్కన మళ్ళీ అబండమీద కూర్చుంటున్న క్షణంలో శ్రీధర్ గుండెల్లో భాషకందని భావాలు!

ఇద్దరి కళ్ళముందు అందమైన గతం!

అప్పటి సంగతులెన్నో గలగల చెప్పుకున్నారు

"ఇప్పుడెక్కడ ఉన్నావ్? ఏంచేస్తున్నావ్?" హఠాత్తుగా అడిగింది పరిమళ.

"చెప్పుకో చూద్దాం!" ఆమెని ఊరిస్తూ అన్నాడు శ్రీధర్.

"ఎక్కడ ఉన్నావో తెలీదుగానీ, బాంక్‌లో ఆఫీసర్‌వి!" అంది పరిమళ.

"నీకెలా తెలుసు! ఆశ్చర్యపోయాడు శ్రీధర్

గలగల నవ్వేసింది పరిమళ పరిమళ అప్పటి నవ్వులో అందం ఉంది వయసు తెచ్చిన మార్పులవల్ల ఇప్పుడు నవ్వులోనంత ఆకర్షణ ఉంది

"నీ పట్టుదల నాకు తెలుసు- నా కోరిక తీర్చడం ఎంత కష్టమైనా చేయకుండవని కూడా నాకు తెలుసు" అంది పరిమళ

ఎంత విశ్వాసం తనమీద!

శ్రీధర్ తన ఉద్యోగం గురించి కాస్సేపు చెప్పాడు

సూర్యుడు అస్తమించినా నారింజరంగు కాంతి ప్రకృతిని శోభాయమానం చేస్తూనే ఉంది

"ఇక వెళ్దామా?" లేచాడు శ్రీధర్

"నేను కాస్సేపు ఉంటాను అతనికోసం ఎదురుచూస్తూ ఉంటానని చెప్పాను?" కాస్త సిగ్గుగా అంది పరిమళ

శ్రీధర్ షాకైన్నాడు.

"అతను ఎవరూ?" ఆశ్చర్యంగా అడిగాడు.

అతని ప్రసక్తి రాగానే పరిమళ బుగ్గలు గులాబీ రంగుని సంతరించుకున్నాయి

"మన స్కూల్‌కి కొత్తగా టీచర్‌గా వచ్చారు ప్రసాద్ అని? ఈ ఫాల్గుణంలోనే మా పెళ్ళి!" తలవంచుకుని సిగ్గుపడుతూనే చెప్పింది పరిమళ



## కుర్రాడు

రోడ్డు వేసున్న కూలీల పనిని పర్యవేక్షిస్తున్నాడు కాంట్రాక్టర్ గవరయ్య

ఓ పిల్లవాడు పని చెయ్యకుండా ఆడుకుంటూ కనిపించాడు

"ఏమయ్యా మేస్త్రీ! ఆ కుర్రాడు పని చెయ్యకుండా ఆడుకుంటూంటే నువ్వేం చేస్తున్నావ్ వాడిని పనిలోంచి తీసేస్తున్నా" కేకలేశాడు గవరయ్య.

"ఆ కుర్రాడెవరో నాకూ తెలీదు. రోజూ ఇక్కడికొచ్చి ఆడుకుంటూంటే మీ కుర్రాడని ఊరుకున్నా" అన్నాడు మేస్త్రీ

-నూతన్ (గుంటూరు)

శ్రీధర్‌కి కాళ్ళకింద నేల కదిలిపోతున్నట్లనిపించింది నిలబడటానికి శక్తిలేనట్లు కొండరాతిని చేతికి ఊతంగా పట్టుకున్నాడు

"ఎదురుచూస్తూ ఉంటాను తప్పకుండా రమ్మని అతనికి మరీ మరీ చెప్పాను నువ్వు ఇంటిదగ్గర ఉండు తొందరగానే వచ్చేస్తాలే!" అంది పరిమళ అతని మొహంలో భావాలు గమనించకుండా

"అప్పటి నీ వయసు నేస్తం కోసం ఎదురుచూసే వయసు ఇప్పుడు ప్రియుడిని కోరుకునే వయసు తప్పు నీదేమికాదు పరిమళా!" అనుకున్నాడు శ్రీధర్

తన నేస్తం పరిమళ తన జీవిత భాగస్వామి కాదు కాలేదు తనకున్న ఒకే ఒక మంచి ఫ్రెండ్ అంతే!

"నేను ఇపుడు బస్‌లో మావూరు వెళ్ళిపోతున్నాను సెలవులు ఎక్కువలేదు మళ్ళీ నీ పెళ్ళికివస్తాగా" అన్నాడు ఎలాగో గొంతు పెగల్చుకుని

అతను భోజనం కూడా చేయకుండా వెళ్ళిపోతున్నందుకు ఎంతగానో నొచ్చుకుంది పరిమళ ఆఖరికి అతన్ని బలవంతంగా ఇంటికి తీసుకువెళ్దామని లేచింది కూడా!

"వద్దు- నాకు టైంలేదు బస్ దాటిపోతుంది. మళ్ళీ వస్తాగా నువ్వు ఉండు" ఆమెని బలవంతంగా కూర్చోబెడుతూ అన్నాడు.

అతను నడుస్తుండగా "పెళ్ళికి నాలుగురోజులు ముందుగా వచ్చేయాలి! నీకోసం ఎదురుచూస్తా!" అన్న పరిమళ మాటలు అతని చెవులకి మధురంగానే వినిపించాయి

✱